తండాలో కార్డన్ సెర్చ్‌లో మాట్లాడుతున్న పరకాల ఏసీపీ కిశోర్ కుమార్

తండా, గూడెంలో పోలీసుల కార్డన్‌సెర్చ్

- 1500 లీటర్ల చక్కర పానకం ధ్వంసం
- 35 లీటర్ల గుడుంబా సీజ్.. ఏడుగురిపై కేసు నమోదు

శాయంపేట, అక్టోబర్ 5 : మండలంలోని సూర్యనాయక్‌తండా, గంగిరేణిగూడెం గ్రామాల్లో పరకాల సబ్ డివిజన్ పోలీసులు, ఎక్సైజ్ శాఖ పోలీసులు శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించి ఇళ్లను తనిఖీ చేశారు. గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 1500 లీటర్ల చక్కెర పానకాన్ని పారబోశారు. 35 లీటర్ల గుడుంబా, నాలుగు కిలోల బెల్లాన్ని సీజ్ చేశారు. గూడేనికి చెందిన బానోత్ శోభన్, మాలోత్ రాజేందర్, సూర్యనాయక్‌తండాకు చెందిన జర్పుల లచ్చు, మమత, లావుడ్యా జామ, లావుడ్యా శ్రీనివాస్, మాలోత్ రాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. గుడుంబా నివారణకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో శాయంపేట, పరకాల, ఆత్మకూరు సీఐలు రంజిత్‌రావు, క్రాంతి, సంతోష్, పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ, రమేశ్‌చంద్ర, ఎస్సై ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఆరోపణలు సత్యదూరం

దామెర, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందని దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి చేసిన ఆరోపణలు సత్యదూరంగా ఉన్నాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దామెర శివారులో అక్రమ వెంచర్ల హద్దురాళ్లను అధికారులే తొలగిస్తున్నారని, ఇందులో బీఆర్ఎస్ నాయకులకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో వరంగల్‌కు తృతీయస్థానం

రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించిన వరంగల్ జట్టు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5: రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య అండర్-19 బాలికల రెజ్లింగ్ పోటీల్లో వరంగల్ జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి, జిల్లా కళాశాల క్రీడా సమాఖ్య బాధ్యుడు గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. నారాయణపేట జిల్లా ధన్వాడలో శనివారం ముగిసిన ఈ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లర్లు ఒక స్వర్ణం, రెండు రజత, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు ఆయన చెప్పారు. 55 కిలోల విభాగంలో అంజలి స్వర్ణ పతకం సాధించి ఢిల్లీలో జరిగే జాతీయ పాఠశాలల క్రీడా సమాఖ్య పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. 69కిలోల విభాగంలో సౌమ్య, 76 కేజీల్లో అంజలి రజత పతకాలు, 59 కిలోల విభాగంలో కావేరి, 72కిలో విభాగంలో మైత్రేయి కాంస్య పతకాలు సాధించారు. అండర్-14, 17 విభాగాల్లో జిల్లా రెజ్లర్లు రాణించి పలు పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అజ్మీరా గోపాల్, డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, రెజ్లింగ్ కోచ్ రాజు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

SHUTTERS FOR SALE

★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్: 8686778662.
NTW-326423

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Samrt Point కి సమీపంలో North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8985947319.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

DASARA OFFER

★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనప్రైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

PLOT FOR SALE

★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పరకాల : బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు

హనుమకొండ చౌరస్తా : బతుకమ్మలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు

ఆత్మకూరు : ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు

జిల్లాలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

హనుమకొండ చౌరస్తా/ఆత్మకూరు/పరకాల, అక్టోబర్ 5 : హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ఆడిపాడారు. కార్యక్రమంలో కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, మహిళా అధ్యాపకులు జ్యోతి, నీరజాదేవి, రేణుక, నాగపరమేశ్వరి, శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్‌కుమార్, సవ్వాసి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో మహిళా ఉద్యోగులందరూ బతుకమ్మ ఆడారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, మండల పంచాయితీ అధికారి విమల, ఐకేపీ ఏపీఎం లలితాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సర్దార్, అధ్యాపకులు మాధవీలత, పద్మ, రమాదేవి, తిరుమల, జ్యోతి, భవానీ పాల్గొన్నారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కవిత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, అధ్యాపకులు శ్రీదేవి, సంధ్యారాణి, సరిత, జ్యోతి, సువర్ణ, రేవతి, శోభ, శ్రీధర్, సాంబశివయ్య, ప్రసాద్, యాకయ్య, సుమన్, వివేక్, రాజేంద్రప్రసాద్, విజయ్‌చందర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు

త్వరలో జడ్పీ షట్టర్లకు టెండర్లు

- ప్రణాళికలు రూపొందించిన అధికారులు
- ప్రత్యేక కమిటీ నియమించిన కలెక్టర్

హనుమకొండ, అక్టోబర్ 5 : కొన్ని సంవత్సరాలుగా హనుమకొండ జిల్లా పరిషత్ (వరంగల్ అర్బన్)కు సంబంధించిన షట్టర్లు, క్యాంటీన్‌కు త్వరలో టెండర్లు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా పరిషత్ అధికారులు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిసింది. కొన్నేళ్లుగా షట్టర్లు, క్యాంటీన్‌కు టెండర్లు నిర్వహించకుండా గడువు పొడిగిస్తున్న విషయాన్ని జడ్పీ అధికారులు కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో కలెక్టర్ సైతం టెండర్లు నిర్వహించేందుకు మొగ్గుచూపినట్లు తెలిసింది. ఇందుకుగాను అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో, పీఆర్ ఈఈ, డిప్యూటీ ఈఈ, డిప్యూటీ సీఈవోలతో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరు బయట షట్టర్లకు కిరాయి ఎంత ఇస్తున్నారు? ప్రస్తుతం జడ్పీ షట్టర్లకు ఎంత ఇస్తున్నారనే అంశాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకొని నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నారు. ఈ ప్రక్రియ రెండు మూడు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ కమిటీని ఆదేశించినట్లు తెలిసింది. కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతో జడ్పీకి మరింత ఆదాయం సమకూరే అవకాశం ఉందని ఆశాఖ ఉద్యోగులు చర్చించుకోవడం విశేషం. కాగా, వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్ పరిధిలో సుబేదారిలో, జూలైవాడ వైపు మొత్తం 14 షట్టర్లు, జడ్పీ ఆవరణలో క్యాంటీన్ ఉంది. ప్రస్తుతం ప్రతినెలా రూ.1.10లక్షలు వస్తున్నట్లు సమాచారం. వీటికి ప్రతి సంవత్సరం టెండర్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ పాత నిర్వాహకులకే గడువు పొడిగించి ఇస్తున్నట్లు తెలిసింది. దీంతో బయట మార్కెట్‌లో ఉన్న కిరాయిలకు ఈ షెట్టర్ల కిరాయిలో చాలా వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించిన ఉద్యోగులు టెండర్లు నిర్వహించేందుకు నిర్ణయంచి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చివరి సారి 2014లో టెండర్లు నిర్వహించి ఇప్పటి వరకు అలాగే కొనసాగిస్తున్నట్లు సమాచారం. సుబేదారి మెయిన్ రోడ్డు వైపు మూడు షెట్టర్లు బాటా చెప్పుల షాపుకు, మరో మూడు షెట్టర్లలో వావిలాల ఖాదీ సంస్థ ఆధీనంలో ఉంది. మరొకటి హ్యాండ్లూమ్ షాప్, జూలైవాడ వైపు షెట్టర్లలో రంగుల షాపు, జిరాక్స్ సెంటర్, ఎలక్ట్రికల్, కిరాణా షాపు నడిపిస్తున్నట్లు జడ్పీ అధికారులు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న షాపు యజమానులు టెండర్ల నిర్వహించకుండా తమకు అనుకూలంగా ఉన్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో అధికారులపై ఒత్తిడి తెప్పిస్తున్నట్లు సమాచారం.

కలెక్టర్ ప్రావీణ్య

అంబేద్కర్ ప్రాంగణంలో రావణవధ వద్దు

ఎల్కతుర్తి, అక్టోబర్ 5 : ఎల్కతుర్తి అంబేద్కర్ కూడలిలో దసరా పండుగ రోజు రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించొద్దని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం కోరారు. శనివారం రెవెన్యూ, ఎంపీడీవో, పోలీసులకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేరాలు, నాయకులు వెంకటేశ్, రాజేందర్, రాజమౌళి, సుదర్శన్, పాపయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : హనుమకొండ ప్రభుత్వ ఐటీఐలో అడ్మిషన్లకు ఈ నెల 9న దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సక్రు తెలిపారు. iti.telangana.gov. in వెబ్‌సైట్ లో నిజ ధ్రువీకరణ పత్రాల ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సంబంధిత ఐటీఐలో సీట్లు కేటాయిస్తామన్నారు. గతంలో వివిధ దఫాల్లో సీటు పొందిన విద్యార్థులకు ఇది వర్తించదని చెప్పారు.

హుండీని ఎత్తుకెళ్లిన దుండగులు

భీమదేవరపల్లి, అక్టోబర్ 5 : మండలంలోని కొత్తపల్లి సాయిబాబా దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని ఎత్తుకెళ్లారు. ఇద్దరు యువకులు హుండీని ఎత్తుకెళ్లినట్లు సీసీ పుటేజీలో వెల్లడైంది. హుండీలోని డబ్బులు తీసుకొని ఆలయ సమీపంలోని పత్తి చేనులో హుండీని పడవేసి వెళ్లారు. ఆలయ పూజారి కోటేశ్వరాచారి ఫిర్యాదు మేరకు ముల్కనూర్ ఎస్సై నంద్రు సాయిబాబు కేసు దర్యాప్తు చేపట్టారు.

గోశాలకు ఆవుల తరలింపు

కాజీపేట, అక్టోబర్ 5 : కాజీపేట పట్టణం సోమిడిలోని ఓ వెంచర్ నుంచి శనివారం ఆవులను అక్రమంగా తరలిస్తుండగా విశ్వహిందూ పరిషత్, బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా చేసి ఆవులను తరలిస్తున్న 16 మందిపై కేసు నమోదు చేశారు. ఆ గోవులను ముప్పారం గోశాలకు తరలించారు. ఆవుల తరలింపును అడ్డుకున్న వారిలో పెసరు తిలక్ కుమార్, మేకల కేదారి యాదవ్, కంఠం శ్రీను ఉన్నారు.

ముగిసిన డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన ముగిసింది. టీజీడీఎస్సీ-2024 నియామకానికి 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల వివరాలను వెల్లడించిన అధికారులు ఈ నెల 1 నుంచి 5 వరకు వారి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. 463 అభ్యర్థులకు 437 మంది హాజరైనట్లు డీఈవో వాసంతి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ధర్మ టీచర్స్ యూనియన్ ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న దామెర ఉపేందర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు, ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారానికి ధర్మ టీచర్స్ యూనియన్ ఏర్పడిందని ఆ యూనియన్(డీటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్ తెలిపారు. శనివారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ సమస్యల సాధనలో ప్రభుత్వంతో రాజీపడడం, ఒప్పందాలు కుదుర్చుకోవడంతో ఉపాధ్యాయులకు న్యాయం జరుగడం లేదన్నారు. ఎస్జీటీలకు సరైన న్యాయం చేయాలని, 700 గురుకుల విద్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పని చేస్తున్న 22 వేల మంది ఒప్పంద ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిద్దెంకి బాబు, దాసారపు శ్యాంసుందర్, బొక్క కిషన్, బొడ్డు బాబు, బూడిద మధు, కంజెర్ల శ్రీనివాస్, దరిగి కుమార్, శ్రీనివాస్, జయకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సమావేశంలో మాట్లాడుతున్న చందర్‌లాల్‌నాయక్ చౌహాన్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్(టీఏపీటీఏ) ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కాలేజీలో రాష్ట్రంలో 250 మంది ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు టీఏపీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు చందర్ లాల్‌నాయక్ చౌహాన్ తెలిపారు. శనివారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల కుటుంబ శ్రేయస్సు కోసం రూ.5 లక్షల ప్రమాదబీమా కార్డులను ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతో ఉపాధ్యాయులందరూ సెలవు దినాల్లోనూ పనులు చేయాలని హుకుం జారీ చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చిందం ప్రకాశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడి ప్రభాకర్, ముకుందం, మహిళా అధ్యక్షురాలు రాపర్తి సుజాత, ఉపాధ్యక్షురాలు ఆస్మాబేగం, చంద్రమోహన్, రంగారావు, అనిశెట్టి నరేశ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రాంతాలను గుర్తించాలి

వైద్యారోగ్య శాఖ అదనపు డైరెక్టర్ అమర్‌సింగ్ నాయక్

పీహెచ్‌సీలో వివరాలు తెలుసుకుంటున్న వైద్యారోగ్య శాఖ అదనపు డైరక్టర్ అమర్‌సింగ్ నాయక్

వరంగల్, అక్టోబర్ 5 : ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల వివరాలను నమోదు చేసుకుంటూనే క్షేత్రస్థాయిలో ఏ ప్రాంతంలో ఏ రకమైన రోగాలు ప్రబలుతున్నాయో గుర్తించాలని వైద్య, ఆరోగ్య శాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ నాయక్ అన్నారు. శనివారం ఆయన జిల్లాలోని పలు పీహెచ్‌సీల్లో తనిఖీలు నిర్వహించారు. ఇంటింటా జ్వర సర్వే, మలేరియా, డెంగీ జ్వరాల నమోదు వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ విభాగాలతో ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రై డే ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డాక్టర్ రాజ్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీదేవీ, డాక్టర్ సంతోష్, సబ్ యూనిట్ అధికారి నర్సింహారావు, వల్లభ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులతో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు

ఉత్సాహంగా బాస్కెట్‌బాల్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : హనుమకొండ జిల్లా సీనియర్(బాల-బాలికల) బాస్కెట్‌బాల్ జట్టు ఎంపికలు సెయింట్ గ్యాబ్రియల్స్ హైస్కూల్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో ఎంపికైన బాలికలు ఈ నెల 7, 8న, బాలురు 14 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు, కార్యదర్శి డోలి సాంబయ్య తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ విజయ్ కుమార్, కోచ్‌లు ఎండీ ఇర్ఫాన్, సునీలా, అసిస్టెంట్ కోచ్ యశ్వంత్, సీనియర్ క్రీడాకారులు శ్రీకాంత్, సాగర్, మంజునాథ్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మోరిలో పడి వ్యక్తి మృతి

ఎల్కతుర్తి, అక్టోబర్ 5 : మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మైస ఐలయ్య(58) శనివారం ప్రమాదవశాత్తు మోరిలో పడి మృతి చెందినట్లు ఎస్సై గోదారి రాజ్‌కుమార్ చెప్పారు. ఐలయ్య పింఛన్ డబ్బులు తీసుకొనేందుకు సైకిల్‌పై ఎల్కతుర్తికి వెళ్తున్నాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని హైవేపై ఉన్న మోరీపై కూర్చున్నాడు. ప్రమాదవశాత్తు జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువులు, పోలీసులు అక్కడికి చేరుకొని చూడగా, అప్పటికే మృతి చెందాడు. భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనం పైనుంచి పడి మరో వ్యక్తి...

రాజిరెడ్డి (ఫైల్)

ఎల్కతుర్తి : మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన సురుకొంటి రాజిరెడ్డి (72) ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి పడి మృతి చెందాడు. కుటుంబసభ్యులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రాజిరెడ్డి శుక్రవారం తన ద్విచక్ర వాహనంపై ఎల్కతుర్తికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో వల్భాపూర్ ఫార్మసీ కళాశాల సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి జారి కింద పడ్డాడు. గమనించిన వాహనదారులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని కుటుంబసభ్యులు అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం రాజిరెడ్డి మృతి చెందాడు. రాజిరెడ్డికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. కుమారుడు తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

రైల్వే కార్మికులకు 78 రోజుల దసరా బోనస్

కాజీపేట, అక్టోబర్ 5 : కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికులకు దసరాకు 78 రోజుల బోనస్‌ను అందించబోతున్నట్లు రైల్వే కార్మిక వర్గాలు తెలిపాయి. దీంతో దేశ వ్యాప్తంగా రైల్వేశాఖలో పని చేస్తున్న 11.72 లక్షల మంది కార్మికులకు లబ్ధి చేకూరనుంది. రైల్వే గెజిటెడ్, ఉన్నత శ్రేణి ఉద్యోగులు తప్ప కిందిస్థాయిలో పని చేస్తున్న ప్రతి కార్మికుడికి రూ.17.951 రైల్వేశాఖ అందించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ముందస్తు దసరా వేడుకలు

న్యూశాయంపేట, అక్టోబర్ 5 : గ్రేటర్ పరిధి 49వ డివిజన్‌లోని బంధం చెరువు ప్రకాశ్‌రెడ్డి పేటలోని బన్ను ఆరోగ్య సేవా సమితిలో శనివారం ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. బన్ను ప్రెసిడెంట్ చంద్రజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ ఏనుగుల మానస-రాంప్రసాద్ హాజరై రావణవధ చేశారు. అనురాగ్ సొసైటీ ఫౌండర్ అనితారెడ్డి, సరిత, కిరణ్‌కుమారి పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మానస-రాంప్రసాద్, ప్రజలు

బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడిగా మోహన్

మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన మాజీ ఎంపీపీ, మోహన్

శాయంపేట, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ యూత్ విభాగం మండలాధ్యక్షుడిగా శాయంపేటకు చెందిన మారెపల్లి మోహన్‌ను నియమించినట్లు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతుల ఆదేశాల మేరకు శనివారం జరిగిన సమావేశంలో మోహన్ ఎన్నికను ఆయన ప్రకటించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేదరన్నారు. అనంతరం యూత్ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్ మాజీ ఎంపీపీ, నాయకులతో కలిసి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ మాజీ చైర్పర్సన్ గండ్ర జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనను యూత్ విభాగం అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అరికిల్ల ప్రసాద్, సంజీవరావు, శ్రీనివాస్, విజయ్, గోవిందాపూర్ గ్రామ అధ్యక్షుడు దాసి శ్రావణ్ కుమార్, గాజె రాజేందర్, సంజీవరావు, కరుణ్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి

మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 5 : కేంద్ర మాజీమంత్రి వెంకటస్వామి జయంతిని కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ పాల్గొన్నారు. నక్కలగుట్ట విద్యుత్ భవన్‌లో హెచ్ఆర్‌డీ ఇన్‌చార్జి డైరెక్టర్ అశోక్‌కుమార్, ఇన్‌చార్జి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, మధుసూదన్, సీవీవో జనార్దన్ పాల్గొన్నారు.

కాజీపేటలో బారులు తీరిన వా